

# కళానిధి

పి. రామలక్ష్మి

శోభ పూసుకుంటున్న సెంటు వాసన గదినో గాఢంగా ఒక్కసారిగా పరిమళించింది. కళానిధి కాగితాలు ముందేసుకుని ఏవో రాసుకుపోతున్నాడు.

శోభ కొసమెరుగులు దిద్దుకోవడం కూడా ముగిసింది. తర్వాత ఆయన భర్తవైపు చూసి. అతని ప్రపంచంతో ప్రమేయం కలిగివున్నాడో లేదో తెల్సుకోలేకపోయింది ఒక క్షణం.

విటూష్య పెదవుల చిరునవ్వు తెచ్చుకునే ప్రయత్నంతో సహా మృదువుగా అంది "ఇక బయల్దేరుదామా!" కనుకొనల్లోంచి చూస్తూ.

పైకి చూసి నిలబడ్డాడు కళానిధి ఎప్పుడైనా సర్వాంశంటే ఆహ్లాదకరంగా కనబడుతుంది. కాని, శోభకు పరిపాటి అయిన జోడి అనడం కష్టం; పెద్ద అందగాడు కాదు. ఇక శోభసంగతి; వర్ణించ శక్యంకాదు. అంత అందం! ఆ అమ్మాయి నవ్వితే అందాలు తొణికిసలాడతాయి పదే — ఏడిస్తే కొత్త అందాలు స్ఫురించి తీరాల్సిన మాట.

కళానిధి నిర్లిప్తంగా నడుస్తున్నాడు. అతని వెంట ఒక వెలుగు నడిచి వెళ్తున్నది. ఆ 'శోభ' అందరి కళ్ళనీ కట్టిపడేస్తూంది. కళానిధిని కొందరు పరిచితులు నిలిపి మాట్లాడుతున్నారు. అది తనమీద అభిమానంతో కాదని కళానిధికి తెలుసు.

"ఏంవోయ్. సంగతులేమిటి" అని పలకరిస్తూ పదడుగులు దూరం వెంటనడిచే వాళ్ళవల్లే అది వెల్లమంచి అనుభవం నిధికి. కాని మూడు నెలల నుంచి అర్థం చేసుకున్నాడు.

ఆ ఇంట వెళ్ళేవి బాహ్యాలకి అని అందరికీ తెలిసినా "ఎక్కడికి?" అంటూ అడగక మానరు.

ఒక్కొక్కసారి శోభ తీయగా సమాధానాలు చెప్పి కళానిధిని కాపాడుతుంది. ఆయన పనాకువ ఉంటాడు సాధారణంగా. కాను పరవశం లేదు. తనని ఏది నడిపిస్తున్నది అని పాతికేళ్లు దాటిన కళానిధి అనుకుంటున్నాడు అప్పుడప్పుడు.

సౌందర్యనిధి శోభ కాని తన 'సరూ' సౌజన్యానికి ప్రతినిధి కదా! ఒక్కడే ఆశ్చర్యం. ఏదో లోపంవున్న వ్యక్తి. ఆ లోపం విషయం మినహాయించి మిగతా జీవితంలో ఏలోపం అనుభవించక పోవాలి: ఆ లోపం వల్ల ఆ ప్రాణి ఎక్కువ కాలం బ్రతకాలి. ఒక లోపం ఉన్నందు వల్ల మంచి తెలివి తేటలు గల వ్యక్తిగా రాణించాలి.

కాని సరూ విషయంలో ఏ ఒక్కటి జరగలేదెందుచేత. మంచివారికింతేనా దేవుడు పాయునేది?

ఒక లోపం ఉన్నది సరిగదా మిగతా జీవితాన కూడా ఏమీ సుఖపడలేదు. జీవించిన ప్రతిక్షణం అవ్యక్తంగా అమిత వ్యధను పొందింది.

ఆ లోపం వల్ల ఎక్కువ కాలం బ్రతకడం దాకా దేనికి. ఇరవై ఏండ్లు నిండినాయో లేదో!

పైగా గొప్ప తెలివి తేటలూ తెచ్చిపెట్టలేదు ఆ లోపం సరూకి: చిన్న విషయానికే అమాయకంగా సంకోచించేది. కుమిలిపోయేది చిన్న ఎత్తిపొడుపుకైనా.

అస్తమించిన మొదటి భార్య సరూని తలుచుకోవడం, అది అపరిమితమైన ఆవేదనతో స్మరించడం కళానిధి జీవితంలో సాధారణం అయింది.

ఇంటికి వస్తూనే పరుపుమీద వాలిపోయింది. కళానిధి ఆదేమని అడగలేదు. తనుకూడా వెళ్ళి ఆరామకుర్చీని ఆశ్రయించాడు. గది లోపల. మనసు లోలోపల కుమిలిపోతున్న శోభ సంగతి నిధికి తెలీదు. అతనికి పట్టలేదు.

శోభ అందమైన మొహం అలిసి కందిపోయేలా నల్లటి కురులలో విరులు నలిగిపోయేలా

# క ళా ని ధి

ఏడ్చి ఏడ్చి మరింత ఎర్రబడి పోయిన బుగ్గలు తుడుచుకుంటూ మరింత పెద్దవై పోయిన కళ్లు భారంగా ఎత్తి నాలుగు వైపులా చూసింది. దోమతెర దగ్గర్నుంచి ప్రతివస్తువూ తనని ఓదారుస్తున్నట్టు కనిపించింది. విప్పారి చూకోవడమనేది ఒక్కసారీ అలవాటు లేని గీత మళ్ళీ తలగడలోకి ఒదిగిపోయింది.

గీత తండ్రికి ఒక్కతే కూతురు. అయితే నేం— కలిమిలేని ఇల్లు. కళానిధి పై పువారు. ఈ సంబంధముచేసి కుర్రవాడి ఐశ్వర్యాన్ని తక్షణం కొట్టేసే ప్రయత్నంలో కనిపించారు గీత తండ్రికి ఎంతయినా రెండవ పెళ్ళి సంబంధం అంటూ గుంజాటన పడిపోతున్నాడాయన. అయినవాళ్ళూ, కానివాళ్ళూకూడా మేమంతా అయినవాళ్ళం అంటూవచ్చి ఇంతకంటె మంచి సంబంధం నువ్వు తెచ్చినా తీసుకురాలేవు సుందరయ్యా — అంటూ ఇల్లు కట్టుకుని చెప్పారు.

ఎందరెన్ని విధాల చెప్పినా సుందరయ్య తల కెక్కలేదు. తన కూతురు సామాన్యరాలు అయి వుంటే తనకి అభ్యంతరం లేకపోయేది. కాని అది సౌందర్యంలో అసామాన్యరాలు.

ఒకరోజు గీత తండ్రి అయోమయ పరిస్థితి అర్థం చేసుకుంది. "నాన్నా నా గురించి అంత బాధపడాలా? అమ్మ వటి అమాయకురాలు నాకు పెద్ద అక్కరేం లేదు— ఇంకా సంకోచిస్తావేం నాన్నా ఈ పెళ్ళి ఖాయం చేసెయ్యి. నేను నీకు భారం అయిపోయాను గదా మరి."

"అయ్యో బంగారు తల్లీ నువ్వు నాకు భారమా? తల్లిదండ్రుల లోకం బాధ పడలేక తొందరగా చేస్తానమ్మా (అని) పిల్లల పెళ్ళిళ్ళు .. కాని నా సదేహమల్లా ఒక్కటే — ఈ కుర్రవాడి మొదటి భార్యకు "మెల్ల" వుండేదటమ్మా. ఆస్తిపాస్తులూ ఐశ్వర్యం గట్రా వున్నవాడు. లోపంవున్న పిల్లనెందుకు పెళ్లాడాడూ? అతగానికేం లోపం లేకుండా కొంపదీసి అని నా ఆలోచన." అన్నాడు సుందరయ్య.

"ఛ ఇది కాకిలకం" ఎర్ర పడపడ గోటికి తీక్షణంగా అవతలికి. లోకం పైపుకి చూసింది గీత "బాధపడేవాళ్ళని చూసి ఈ లోకం అనంది. చేదీ ఎంతమాత్రమో ఏమీ తెలీదూ? హృదయాన్ని అర్థం చేసుకునేదకూడా ఎ కొద్ది ప్రపంచమో మాత్రమే. నేను ఈ పెళ్లే చేసుకుంటాను.

సుందరయ్య పెళ్ళిస్థిరపరిచాడు.

గీతకి లోపం ఏరోజూ కలుగక పోలేదు. మొదటి భార్య సౌందర్యలోపం వున్న మనిషి కాబట్టి తన భర్త తనని అమితంగా ప్రేమించటానికి అవకాశం బలంగా వుంది.

తాను ఈ విషయంలో బాగా తగాలిందని ఇవాళే అంటే ఈ మధ్యనే తెలుసుకుంది. కాని ఏం లాభం— ఏమైనా తనకి శరణ్యం అదృష్టం పుట్టినందుకు ఏడిస్తే అది ఈ కాలానికి అవహాసంగా కనబడొచ్చును. కాని దురదృష్టానికి అంతకంటె ఏంచెయ్యగలరు ఎవరైనా. కొందరు నవ్వుకునేది, కొందరు లోపల ఏడ్చేదీను.

గీతకి స్నేహితుల ఆర్భాటం ఎక్కువ. ఎలాంటి స్నేహితులని ఆలోచించుకోదు. పొరిగింటి పుల్లమ్మ దగ్గర్నుంచి కార్యదర్శి కళ్యాణి వరకు వున్నారామె స్నేహితులు.

ఎదుటి మనిషిని ఉబ్బేయటం మాత్రమే అలవాటు గల ఎదురింటి ఎల్లమ్మగారు బుగ్గలు నొక్కుకుంటూ

"ఆ మెల్ల పిల్లకన్నా ఎన్నిపాలు నయమనుకున్నా తమ్ముడూ? రెండు కళ్లూ లేకపోయినా గుంత్రం మొహమేసో ఆ దాక్ష లాభం అని లేదికాని. ఇక మొహానికి పౌడరు కొంచెం ఎక్కువ" అనిచెప్తుంటే తలిపోయిన మనిషి మీద దాడిని చెప్పినట్టుంది" అని విసుక్కుంది గీత గాని ఎల్లమ్మగారు చెప్పిన విషయాలు మరిచిపోలేదు ఆ అమ్మాయి.

సెక్రటరీ సంధ్యాదేవితో స్నేహం కట్టినప్పుడు గీతకి కొన్ని సంగతులు తెలిశాయి.

అసలికి ఎక్కడుండలేని మనిషిని ఎక్కువగా మెచ్చుకునే అలకయోక్తుల ధోరణి.

"మీ పతిగారు కూడా ఈ లేడీస్ క్లబ్బులో మెంబరుగా వుండేవారు తెల్లగా పాలరాతి బొమ్మలా వుండేవారండీ మనిషి. ఏదో కొద్దిపాటి లోపం! అయినా అదెకేం లోటు లెండీ! మొంట సౌభాగ్యవతి, ఆనక నిత్య సుమంగళిని" అంటూ దీర్ఘం తీసింది సంధ్యాదేవి.

అలాగా అనుకొని నిశ్శబ్దంగా గీత.

ఆ తర్వాతే నిజంగా గీతలో సంచలనం కలిగింది. సహజంగా ఆడంబరాల వైపుకు ఆకర్షింపబడని గీత క్రమేణ అలంకరణాలపట్ల ఆసక్తి పెంపొందించుకుంది. తాను తామ తవితాన అదే ముఖ్యం అయిపోయింది గీతకి. కాని అదే తన కొంప ముంచిందని ఆ పిల్ల తెలుసుకోలేకపోయింది మరి. కళానిధికి అదే కారణంచేతే గీతంటే మరికాస్త వెగటు కలిగిపోయింది.

• • •

ఆదివారం. టైము మధ్యాహ్నం ఒంటిగంట. భోజనం కానిచ్చాక మేడమీదకి వెళ్ళి కుర్చీని ఆక్రమించాడు కళానిధి. అలవాటుగా అనేక కాగితాలు ముందువేసుకోబోతున్నాడు. ఇంతలో క్రింద వీధి తలుపు దబదబ చప్పుడైంది.

గీత భోజనం చెయ్యటంలో లేటు. ఇద్దరూ ఒక్కమారే కూచున్నా ఇంకా గీత తినటంలోనే వుంది. వంటమనిషి చేతిలో పని వుంది.

గీత తీస్తుందిలే తలుపు అని కాసేపు ఆగి చూసిన కళానిధి లాభం లేదని దిగుతున్నాడు. అవతలి మనిషి విరామం ఇవ్వకుండా కొడుతున్నాడాయెను తలుపుని.

దిగటానికి ఠక్ ఠక్ అంటూ పిలుపు కూడా.

"ఎవరిదీ గొంతు? అనుకుంటూ సోమూది. సోమశేఖరం అనుకుంటూనే తలుపు తీశాడు.

ఎదురుగా చిరునవ్వుతో మిత్రుడు సోము. అలా ఓ క్షణం రెప్పవాల్చక చూసి కౌగిలించుకు వదిలేశాడు సోమును.

"కూచో కూచో — ఎప్పుడు రావటం? క్షేమమా?—" కళానిధి సాదరంగా కుర్చీ చూపించాడు.

"నా క్షేమం విషయమే గాని — నువ్వేమిటి పూర్తిగా ఐపోయావ్? మళ్ళీ పెళ్ళి చేసుకున్నావటగా?— కబురైనా పంపలేదేం?—"

"ప్రాణమిత్రుడివైతే పోట్లాడేవాడివి?" అన్నాడు నిధి నిర్లిప్తంగా.

"ఏమిటోయ్ నీ వైరాగ్యం మనిషి — ఇంకోలా అనుకోకపోతే — ఆ పని కాదా


## కాయకల్ప చికిత్స

హృదయము ఊపిరి తిత్తులు పైత్యకోశము పూర్తిగా శిథిలము కాకుంటే. రోగి తిరిగే స్థితిలోవుంటే ఈ చికిత్స పొందవచ్చును 3లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములోవున్న అన్ని వ్యాధులు నివారణమగుటయేగాక సగము వయస్సు కలిసివచ్చును అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్స పొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనముకలుగును ఇంగ్లీషు, ఆయుర్వేద, యునాని. హోమియోపతి, ప్రకృతి వైద్యములవల్ల సాధ్యముకాని అన్నివ్యాధులు నివారణ మగును వివరములుకోరువారు పోస్టు ఖర్చులకు రు. 1-50 M. O. పంపవలయును

శ్రీ యోగాశ్రమము

పెద వాల్తేరు

విశాఖపట్టణము—3

అంతా తెలిసిన మన వర్మాగారు చెప్పారు ఇవాళ

శాస్త్రోక్తంగా నవ్వాడు కళానిధి. "అన్నట్టు మీ ఇంటికి వదకొండుకే భోజనాలై పోతాయి గదూ? కాఫీ తెప్పిస్తామండు—" అంటూ లేచాడు

"వద్దు వద్దు" అన్నాడు సోము.

"అదికాదు" అని కళానిధి వెళ్ళిపోయాడు. అల్మైంది శోభ గబుక్కున రాలేకపోయింది కాబోలు ఇద్దరూ లేచి కూర్చున్నారు.

ఇనెదురుగ మొగుడూ పెళ్ళాలు "దేవ్" అయినందుకు సోముకు ఎంత నవ్వొచ్చిందో. కళానిధి ఎదురైనందుకూ నవ్వినందుకూ అంత ఆశ్చర్యమూ అనిపించింది.

శోభ ఇతను నా ఫ్రెండు సోమశేఖర్"

శోభకి జరిగిన సంఘటనకి సిగ్గయింది. సిగుతో ఎరుపెక్కిన బుగ్గలతో గులాబీ సుందరిలా కనిపించింది సోముకి సాధారణంగా అందరు తెల్లని ఊహించుకున్నారు ప్రత్యక్షంగా చూస్తే కొంత అందం తగ్గి కనిపిస్తాడు ఈ శోభలో అందాలు సాక్షాత్కరించింది!

కాఫీలూ, కబుర్లూ అయినాక మళ్ళా కలుస్తానంటూ లేచాడు సోము వెళూ కళానిధి చెయ్యి నొక్కి "అదృష్టవంతుడివోయ్" అన్నాడు సోమశేఖరం.

ఆ మాటలు సునిశితంగా చేసుకో సమపరంగానూ లేకపోయింది కళానిధికి

ఒకే ఆఫీసులో పనిచేస్తూ తామిద్దరూ దంపతులైనందుకు చాలామంది మిత్రులు అభినందనలు పొందవలసినది. కాని తన అర్ధాంగి "వరూ" అయినందువల్లే రావలసినన్ని శుభాకాంక్షలు రాలేదు. సోము ప్రాణమిత్రుల్లా ఒకడై నప్పటికీ మాట్లాడక ఊరుకున్నాడు.

కాని కాళిదాసు అప్యాయంగా కళానిధిని కౌగిలించు కున్నాడు. అందులోనే ప్రశంసా, శుభాకాంక్షా, ఆశీస్సూనూ.

కాళిదాసిచ్చిన కౌగిలిముందు, ఈ రోజు సోము అభినందన దివాకరుడిముందు దివిటీయో దివ్వె ముందు దీపకళికో. అంతమాత్రంకూడా కాదా?

శోభ, సోము సవ్యేరపాటుని గమనించింది బాగా, అంత సౌందర్యానికి తను నోచుకున్నందుకు గర్వం తొణికిసలాడింది అంతరంలో. కాని కళానిధి నిర్లక్ష్యం గుర్తురాగా తప్పుగ బాల్లారింది ఆమె మనసు.

ప్రయోజనం లేని కళ, సుఖమివ్వని సంపద లేకపోతే నేం?

కళానిధి వరూని పెళ్ళిచేసుకున్నప్పుడు ఎక్కువ మంది హర్షించలేదు ప్రసంతం ఎంత మంచిది. అమెకునే పవిత్రం వదలని బాడన్నపుడు కళానిధి అందుకే కొంతమంది తనని అసహ్యించుకునే చూపులు చూసి పట్టి తనకింద కరిగితే, కృంగిపోవడానికి బదులు విస్తుపోయాడు. "అంతమంది మంచివాళ్ళనుకుని నేను పెద్దవాణ్ణి అయిపోయాను" అనుకున్నాడు తర్వాత ప్రసంతం, సంఘం మొదలైన వాటి పట్ల నిర్లక్ష్యం అలవర్చుకున్నాడు. తనసర్వస్వం "వరూ" అయింది.

కాని ఇప్పటి జీవితం రుచించటంలేదు. ఎంత ప్రయత్నించినా గాని. అందుకు కారణాలు శతాధికంగా ఉన్నాయి. "పుట్టినప్పటి పొరపాటు పని చేసినందుకే ప్రకృతనే శిక్ష ఇంతలాగ అనుభవిస్తున్నాడు" అనుకుంటాడు తీరిక చిక్కినప్పుడల్లా.

శోభ అందం తిలుచుకున్న కొద్దీ అతనికేకో గాభరాగా వుంటుంది ఒక స్త్రీ హృదయాన్ని. అభిమానాన్ని తాను గాయపరుస్తున్నట్టున్నాడు! కావాలని కాకపోయినా ఆ పంతి అమె పటింది! అమె కృంగిపోతే ఆ పాపం తనకి పటదూ?

ఆఫీసునుంచి ఓ రోజు వచ్చి మెడమీద లిన గదిలోకి వెళ్ళబోతూ ముందు గదిలో మంచం దగ్గర ఆగిపోయాడు కళానిధి. అంతకి శోభ అనారోగ్యంగా కనిపించటం అదే మొదటి సారి.

ఒత్తైన జుత్తులో సగం వొపటి మీద పడుతోంది, పాలిపోయిన చెంపలు, లోతుకు పోయిన కళ్లు.


చంద్రోదయ సూర్యోదయ దృశ్యాలు కాంతి భేదం తప్పించి, సౌందర్యంలో దేనికదే గొప్పది. అలాగ ఆరోగ్యంగా ఎంత అందంగా వుందో, ఒడిలిపోయినప్పుడూ పరిసమానమైన అందమే.

అవేవీ గుర్తించని నిధి శోభ అస్వస్థత గుర్తించాడు

"తలనొప్పి" అంటూ సమాధానం చెప్పి శోభ తదేకంగా చూడసాగింది నిధిని.

"మాత్రలేమైనా తెప్పిస్తాను." కదలబోయాడు

చప్పున చేయి అందుకుని శోభ "మీరు దగ్గరుంటే తలనొప్పి దానంతట అదే పోతుంది.

పరిశ్రమను ఎలా నెలకొల్పాలో నాకు తెలుసు-కాని-

# చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తు ధన సహాయం

క్రొత్త లఘు పరిశ్రమను స్థాపించుటకు,
ప్రస్తుతం జరుగుచున్న పరిశ్రమను
విస్తరింపచేయుటకు, పెట్టుబడి కావలసినచో
మీ పథకం వివరాలు మాకు నచ్చచెప్పండి.
సాంకేతిక నిపుణులకు ప్రత్యేక
సదుపాయములు మేము చేయగలము.
మీ అవసరాలను మాతో చర్చించండి

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: సుల్తాన్ బజారు, హైదరాబాదు
కె. గోపాలరావు
ఛైర్మన్
యం.వి. సుబ్బారావు
జనరల్ మేనేజర్

ఆంధ్ర ప్రదేశ్‌లో అగ్రస్థిత ప్రాంతీయంగల బ్యాంకు

# కళానిధి

కూచోరూ? — శోభ అర్థింపుని కాదనడం కష్టం,

ప్రక్కనే కూచుని మెల్లగా నుదురు రుద్దుతూ మౌనంగా వున్నాడు.

"అమ్మా! తగ్గిపోయింది! ఇంత దాకా!"

కళానిధి వెంటనే చెయ్యి దించాడు.

శోభ ఆ చెయ్యి అందుకుని తన చేతికి తోడిస్తూ "ఎంత నలుపు బాబూ మీ చెయ్యి! అంది కొంటెగా అతన్ని చూసి నవ్వుతూ.

తటాల్న నిలబడిపోయిన నిధి ఆమెవంక క్షణం చూసి గబ గబ వెళ్ళిపోయాడు, తిన్నగా బాల్కనీలోకి వెళ్ళిపోయాడు,

గతస్మృతుల ఆవేదన ఇంక పగలగొడుతుంటే అస్మారకంలో ఉన్నట్టున్న అతనికి అక్కడున్న కుర్చీ ఆశ్రయ మిచ్చింది,

కళానిధి సరూని సంతోష పెట్టడం కోసం. ఆవిడ దిగులు చెందకుండా వుండటం కోసం — అందగత్తెల గురించి అవహేళనగా మాటాడే వాడు. కనపడిన ప్రతిసౌందర్యవతిలోను ఏదో లోపం ఎంచి మాట్లాడేవాడు.

అలాంటి వాడు — ఈనాడు ఒక అందగత్తె తన అందానికి అహంకారపడుతుండే ఎలా ప్రోత్సహించి పొగడగలడు? అంతవరకు దేనికి, ఎలా భరించి బ్రతకగలడు?

కళానిధి తనని తాను తిట్టుకున్నాడు. తెలివి తక్కువవాడై పోయి తను పెళ్ళి చూపులికి ఎందుకు ఒప్పుకున్నాడు కాదు? విరక్తి తనని మరింత అగాధంలో పడేసింది. ఎవత్తో ఒక అనాకారిని కట్టుకుంటే ఇంత బాధ, చెప్పుకోలేని వ్యధ వుండేది కాదు. పైగా ఆమెలో తన "సరూ"ని చూసుకునే అవకాశం వుండేదేమో! తను దౌర్భాగ్యుడు, దరిద్రుడు,

ఒకసారి ఏమైందంటే — కొండకాని ఫ్రీల చిత్రాలున్న కాలెండర్లు తీసుకువచ్చి ఇంట్లో అలంకరిస్తున్నాడు నిధి సరూ అసహ్యించుకుంది. "ఏమిటీ కోతిబొమ్మలు తీసుకొచ్చారు." అంది అప్రయత్నంగా.

"కోతి చేసే చేష్టలు ముద్దుగా వుండ వేమిటి?—" అన్నాడు నిధి తన పనిలో మునిగి వుండి.

"సినిమాస్టార్ల బొమ్మలు గోడలకి పెట్టడం నా కిష్టం లేదు సరూ!" అన్నాడు నిధి మళ్ళా.

"అయినా ఈ కోతి బొమ్మ లెవరిచ్చారు మీకు — ఇవి తగిలించకపోతేనేం? —" సరూ వివిధకోణాల్లోంచి చూసినా ఆ చిత్రాలు నచ్చాయి కావు ఆమెకి

"నీ కేం తెలుసు. మనం అంతర్నేత్రాలతో చూసినప్పుడే అంతస్సౌందర్యం కనిపించేది. ఈ ప్రపంచంలో అన్నీ అందమైన వస్తువులే తెలుసుకోవాలి గాని—"

ఆలోచనా భంగిమలో నిలుచుండిపోయింది సరూ.

ఆలోచనా భంగిమలో ఉన్న నిధి, అలికిడి కావడంతో వెనక్కు చూశాడు.

శోభ వుంది "తమాషాకి అన్నాను. మీరు నిజంగా నల్లగా వున్నారని కాదు" అంది.

నిధి నవ్వుకున్నాడు. "నాకు నలుపే ఇష్టం!"

"అలాగా! అయితే నేను అదృష్టవంతురాల్ని కాను."

నిధి మాట్లాడలేదు, లేచి నించుని "అలా వెళ్ళివస్తాను" అంటూ ఇంకేదో చెప్పబోయాడు.

"నేనూ వస్తాను" శోభ కళ్ళల్లోకి చూసింది. కాదని ఎలా అంటాడు.

కొంచెరగా ఇంట్లోంచి కదలలేకపోయాడు. శోభ ముస్తాబుకి ముప్పావు గంట చాలింది.

పరికదా — నిధిని ఇలవంకాన కూచోబెట్టి తల దువ్వింది.

"పెళ్ళాం అందగత్తె అయితే షోకు దానికదే వస్తుంది."

ఆ మాట కళానిధి కొత్తగా యిప్పుడు వినడం కాదు మూడు నాలుగు నెలలయి అతను అప్రయత్నంగానే వింటున్నాడు. గమనిస్తున్నాడు ఇష్టం లేకనే.

ప్రజల నోళ్ళకి తనొక విట్టూ, లోకం కళ్ళకి తనొక కార్టూనూ అయిపోవడం లేదుకదా?

నీటుగా కనిపించే మనిషిని. సుఖపడుతున్నట్టనిపించే మనిషినే ఎంత ఓపలేదు ప్రపంచం?—

కాని — ఈ ప్రపంచం తాను సరూతో తిరిగినప్పుడూ అంది, "ఆదర్శ పురుషుడు!" అనే మాటలు మనసారా అన్నవాళ్ళే లేరు. పెద్దన వలెనా, మొద్దన వలెనా అన్నట్టనేవారు.

కానీ అప్పుడు తను గర్వంగా తలెత్తుకు తిరిగేవాడు. నిరసించే వాళ్ళని నిర్లక్ష్యంగా కళ్ళ ముడిచి చూసేవాడు. వాళ్ళ తిట్లు తన కెందుకని అప్పుడు అనందపరిచేవో స్పష్టాస్పష్టంగా తెలుసు. ఇప్పుడు శోభనీ తననీ కలిసి అభినందిస్తుంటే కూడా ఆనందమేమీ లేదు. బాగా తెలుస్తూందిప్పుడు — తను "ప్రత్యేకత"కి అలవాటు పడిపోయి ఈ "మామూలుతనం"తో సరిపెట్టుకోలేకపోతున్నాడు.

ఒక సరూ తనని చూసి ఆనందిస్తే — కొండంత సంతోషం కలిగేది లోకమంతా తనని చూసి ఆనందపడడం అవసరంలేదు. లోలోపల గొప్ప తిరస్కారం వుడుకుతుండేది.

ఒక రోజు శోభ — ఫొటో స్టూడియోకి వెళ్దాం. ఇప్పుడు తనకి తనే చొరవ చేస్తున్నది. శోభ ఇలాంటి విషయాల్లో.

కళానిధి తప్పించుకోబోయాడు శోభ అడుకునే మాట కల్ల. మనుషుల్ని నొప్పించడం కళానిధికి సాధ్యం కాదు.

నిస్సహాయంగానో నీరసంగానో వెళ్ళాడు ఆమె వెంట.

నాలుగైదు ఫొటోలు తీయించింది శోభ ఇద్దరికీనూ.

వసుగ వస్తాయండి అన్నారు ఫొటోగ్రాఫరు వొంగిపోతూ.

శోభ "ఆల్‌రైట్" అంటూ గంభీరంగా ఇవతలికి వచ్చేసి దారంట నడుస్తూ కళానిధి వైపు చూసింది,

ఆవిడకి కళ్ళల్లో నీళ్లుతిరిగాయి, అతని ధోరణి చూడగా.

మూణ్ణాళ్ళకి కాపీలు తీసుకొచ్చాడు స్టూడియో మనిషి. అతగాణ్ణి డబ్బులిచ్చి పంపేసి ఆత్రుతగా కవరు విప్పింది శోభ. తనఫొటో చూడటానికి తన కళ్ళే చాలనట్లనిపించింది శోభకి, కాని నిధి—

ఏ ఫోజు బొమ్మ చూసినా అతని మొగంలో దైన్యతో, దిగులో, విరక్తో తాండవిస్తున్నదితప్ప ఒక్క చిరునవ్వు లేదు.

"చాచా" అని మనసులోనే దిగమింగింది.

"ఫొటోలా" యథాలాపంగా అడిగాడు.

అంతే చాలనుకున్నట్లు ఒక్కొక్క ఫొటో వరసగా చూపించిందామె. ఆఖరిది చూపుతూ అతని వదనాన్ని పరిశీలించింది.

అదికూడా మామూలుగా చూసి టేబిల్ పైని ఉంచబోతున్న నిధిని ఆపుచేసి, ఆఫోటో అందుకొని తనేమళ్ళీ అతని కళ్ళముందుంచింది. నిధికి అర్థంకాలేదు.

"ఈ ఏంగిల్‌లో నేను బాగాబాగా పడ్డాను కదూ?—"

నిధి తలెత్తాడు. శోభ కళ్ళల్లో అంత ఆత్రుత అతనెప్పుడూ చూడలేదు. అలాటికళ్ళే అతను చూడలేదు, సరూ కళ్ళు ... అనుకుంటున్నాడు.

నిధి అలా చూడగా శోభ బుగ్గల్లో అరుణ రేఖలు ఉదయించాయి. అసలు అలా అతను తనను చూస్తాడనే, చూడాలనే, ఈ అపురూప సౌందర్యాన్ని తెలుసుకోవాలనే ఇన్ని ఫోటోలు తీయించుకుంది శోభ.

"చెప్పండి" ... అంది శోభ, కంఠం బరువెక్కింది.


దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము



హస్తప్రయోగం, అవయవము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునొప్పి, చెవుడు, పోస్టుద్వారా కూడా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల

డాక్టరు పి. కుమారస్వామి దేవర,

ట్రావెలర్సు బంగళా రోడ్, తెనాలి.

SUVARNA AGENCIES

నిధి కళ్ళముందు సరూ రూపమై శోభ ప్రత్యక్షమైంది చెప్పమంటూ.

ఏం చెప్పాలి? గుర్తు తెచ్చుకున్నాడు.

"నువ్వు బాగుంటావు శోభా!" ఎలాగైతేనేం అనగలిగాడు నిధి.

ఆమె హేర్‌స్టయిల్ వెక్కిరించినట్లయి మెల్లగా చూపు తిప్పుకున్నాడు.

గులాబీలు పూచాయి శోభ అంతరంగంలో. అంతలో కలుక్కుమంది. బొత్తిగా ఇంత దివాలా జాడీలా అన్నాడు ఛీ ఏం మనిషి ఈయన? —

శ్రీ లక్ష్మీ జ్యూయల్ హౌస్!

పైన బోర్డు చూస్తూ. మెట్లెక్కింది శోభ. ఆమె వెంట కళానిధి

ఇద్దరు షోకేసులకి వెళ్ళారు రకరకాల నగలు అద్దాల్లోంచి మిరిమిట్లు గొలుపుతున్నాయి.

"నాకు కాదు — మీకు నచ్చినదే తీసుకుంటాను —" అని నిధిని ముందుగానే చెప్పేసి వుంది శోభ

ఒకపెట్టె తెరిచి "ఇది బావుంది" అన్నాడు నిధి

శోభ ఇక మారు మాటాడలేదు.

ఖరీదు చెల్లించింది.

ఆ నెక్లెస్ పెట్టుకుని నిధిచేత "ఎంత బావున్నావు" అనిపించేవరకు మరోపని తోచదు. ఆ సంగతి శోభకి తెలుసు. కళానిధికి ఇంకా తెలుసు కాబట్టి భయపడుతూ వుంటాడు ఎలా పొగడాలో తెలీక.

శోభ అరగంటకిగాని కదిలి రాలేదు అద్దం ముందునుంచి.

నిన్నకొన్న నెక్లెస్ శోభ కంఠాన్ని ఆమె బంగారు ఛాయకు అతుక్కుపోయింది. కేవలం ఆ మెరుగుడురాళ్లు — చాలా ఖరీదని మెరుస్తున్నాయి గర్వంగా ఆమె మెడని కౌగలించుకున్నందుకు.

నిధి కళ్లు చికిలించి చూశాడా కాంతికి. అల్లంత దూరాన్నించే చిరునవ్వుతో నడిచి వచ్చింది శోభ.

"బావుందా?"

"ఊఁ!"

"సరిగ్గా చెప్పండి! మీరేగా కొన్నారు!"

"నువ్వు పెట్టుకున్నాక దానికి అందం వచ్చింది." అన్నాడు నిధి.

సిగ్గుతో అతని చేయందుకుని, పెదవుల్తో స్పృశించింది. అతను దగ్గరకు తీసుకున్నాడు శోభను.

ఆ రోజు శోభ కలలు ఫలించినట్టే.

కలతలేని నిద్రలో వుంది, రాత్రి పన్నెండు గంటల సమయం.

నిధిమాత్రం ఓ కుర్చీని ఆక్రమించి టేబిల్ ముందు కూచున్నాడు. టేబిల్ లైటు నీలికాంతి చిమ్ముతోంది.

ఎదుటి గోడని పరిశీలనగా చూస్తున్నాడు నిధి. అతనికి రెండేళ్ళ క్రితం సంఘటనలు గుర్తొస్తున్నాయి. సరూ తో హాయిగా సాగుతున్న దాంపత్య జీవితంలో......

ఒక రోజు ...

"మనిద్దరం కలిసి ఫొటో తీయించుకుందాం!" అన్నాడు కళానిధి ఏమంటుందోనని ఆత్రుతగా చూస్తూ.

నివ్వెరపోయింది సరూ. "ఎవరైనా నవ్వుతారు!" అంది కళ్లు చప్పున వాల్చుకుంటూ.

"ఏం ఎందుకు తీయించుకోకూడదు మనం?" మొండిగా ప్రశ్నించాడు.

చేస్తున్న పని వదిలి లేచిపోయి కళ్ళనీళ్లు పెట్టుకుంది సరూ.

అప్పటికి తెలుసుకున్నాడు పొరపాటు ఆమె మనసు గమనించకుండా అన్నందుకు నొచ్చుకుంటూ— "ఎందుకు సరూ? ఏమన్నాను?" అని ప్రశ్నించాడు లాలనగా తనవైపు తిప్పుకుంటూ.

"మీరుకూడా అపహాస్యం చేస్తారని కలలో నైనా అనుకోలేదు. దేవుడు నన్నెందుకు పుట్టించాడో?—"

"ఎందుకా? నాకోసం!"

ఆవిడ కొంగుతో కళ్లు ఒత్తాడు నిధి.

అతని పాదాలు చూడసాగింది నిశ్శబ్దంగా.

"నన్ను అపార్థం చేసుకున్నావు సరూ! ఫొటో తీసుకోవడం తప్పా?

"నాలాటి వాళ్లు తీయించుకుంటే తప్పే! స్కూల్లో గ్రూపు ఫొటోలక్కూడా నేను వెళ్ళలేదు. అద్దములో నేనెప్పుడైనా కన్నెత్తి చూడటం మీరు చూశారా?—"

"సరూ!" నిధి కంఠంలో తడి. ఉద్విగ్నత.

"ఆ సరూ వేరు. నా సరూ వేరు. నా సరూతో చిరకాలం కలిసి జీవించాలంటే ఫొటో తీయించుకోక తప్పదు. అయినా నన్ను వేరుపరచడం మానవు నువ్వు! సరూ నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నాలో ఆత్మవంచనకి తావు లేదు. నన్ను నమ్మవు కదూ నువ్వు?"

సరూ కన్నీళ్లు ఆనంద బాష్పాలయిపోయాయి తరువాత — ఇద్దరూ కలిసి — అదిగో అదే స్టూడియోలో ఫొటోలు దిగారు.

ఎంత బాగా వచ్చాయి! ఒకదాన్లో ఇద్దరూ పక్క పక్కన నిలబడి. అందులో సరూ చెక్కిళ్ళు కనుబొమలు. ముక్కు. పెదవులు తీర్చి దిద్దినట్టు పడ్డాయి. నేలవైపుకు రెప్పలు వాల్చి చూస్తున్న సరూ దేవతలా కనిపిస్తుంది అందులో! ఇంకొకటి పక్కవాటుగా తీయించుకున్నది అది ఇప్పుడు చూసినా, కదలికతో తన ముందామె నిలిచినట్టుంటుంది.

కళానిధి పూర్తిగా గతంలో మనిషి అయిపోయాడు. గడియారం ఒంటిగంట, అనక రెండూ కూడా చెప్పి మళ్ళీ పనిలో నిమగ్నమైంది.

సరూ కోసం, ఆమె పుట్టిన రోజు బహుమతిగా ఒక నెక్లెస్ చాలా నాజూకైనది కొని యిచ్చాడు.

"నా మొహానికి నెక్లెస్ కూడానా?" అంది. బాగా కోప్పడ్డాడు నిధి. కాని పుట్టినరోజునాడు అలంకరించుకున్న తర్వాత కూడా అదే మాట అనడంతో సరూతో దెబ్బలాట పెట్టుకున్నాడు.

ఆ తగువు సరూ ఏడ్చుకునే వరకు వెళ్ళింది.

ఆమెని ఓదార్చడానికెవరున్నారు వేరే!

మళ్ళీ తనేగా! —

## గాథావళి - 268

# అతి వాగుడు

సుప్రసిద్ధ ఆంగ్ల కవి విలియమ్ వర్డ్స్‌వర్త్ స్నేహితుడు కోల్‌రిడ్జ్ (కవి)కి అతిగా మాట్లాడటం అలవాటు దారినపోయే దానయ్యలను ఆపి మాట్లాడటం అతని యిష్టాల్లో ఒకటి.

ఒకసారి అలానే కోల్‌రిడ్జ్ ఒక దారినపోయే మనిషిని ఆపి- అతని 'టై' పట్టుకొని ఏదో మాట కల్పించుకొని మాట్లాడటం ప్రారంభించాడు. ఆ కవి మహానుభావుడు తనని ఎంతకీ వదిలిపెట్టకపోయేసరికి ఆ పెద్ద మనిషి పాకెట్ నైఫ్‌తో "టై" కోసుకుని వెళ్ళిపోయాడు.

మాటల తన్మయత్వంలో మునిగిన కోల్‌రిడ్జ్ యిది గమనించక అలానే ఆ 'టై' పట్టుకుని గంటల తరబడి మాట్లాడాడు.

కొడాలి రమాదేవి

# కళానిధి

సరూ సరూ! అతని గుండె ఆక్రోశించింది. నీ ప్రేమకి ఎన్నెప్పుడూ దూరం చెయ్యకు...

శోభ కమ్మని కల ఎందుకో చెదిరిపోయింది. ఉలిక్కిపడి కూచుంది మంచంమీద. దోమతెర తొలగించి, ఇవతలకొచ్చి కళ్ళు చిట్లించి నిధికేసి చూడసాగింది ప్రశ్నగా.

అతని మధుర స్మృతికి భంగం ఇంకా వాటిల్లలేదు.

పిల్లి నడక నడిచింది శోభ.

కుర్చీకి వెనకగా నిలబడి తీక్షణంగా దృష్టి సారించింది. క్షణాలమీద కారుమేఘాలు అలముకునాయి శోభ వదనంపైన. సరూ ఫోటో చూడటం ఇదే మొదటిసారి శోభకి.

మెల్లగా గంభీరంగా వెళ్ళి, టేబిల్ మీద ఫోటోమీదుగా చేయివేసింది.

"ఏమిటిది? ఎవరు?—"

తీయని తలపు చెదిరిపోయింది. నిధి గబుక్కున నిలబడ్డాడు.

అదిరిన మనసు మళ్ళీ యథాస్థితికి వచ్చాక కుర్చీలో కూలబడ్డాడు.

"మీ సరూ ఫోటోలా?" బొంగురు గొంతుతో అడిగింది.

"అవును శోభా!" అన్నాడు అతి మామూలు స్థితికి రాబోతూ.

"ఇన్నాళ్ళూ ఎక్కడుంచారు?— నా కంట పడకూడదా మీ ప్రేయసి?—" శోభ గొంతులో ఎక్కడో ఒక వెక్కిరింపు.

ఆ ధ్వని విన్న నిధి సహించలేకపోయాడు. కానీ అరవడానికన్నా అశక్తత వచ్చింది.

"ఎక్కడో బీరువాలో వుండే తీశాను."

"అర్థరాత్రి పూట తీశారు చిత్రం!"

"శోభా ఏమిటీ ప్రశ్నలు?—"

"నాతో అబద్ధాలాడతారేం? నేను మిమ్మల్నే అన్నాను?— మీకు మీ సరూ ఫోటోలు ఇష్టం!"

"నిజమే" నిధి అన్నాడు అసహనంతోనే.

"మీ సరూ అంటే అమిత ప్రేమ."

"అవును!"

"నా ఫోటో మీరిలా చూడలేరు" ఊరుకున్నాడు నిధి.

"నన్ను మీరు ప్రేమించలేరు.

ఏమనాలో తోచలేదు. అడ్డుచెప్పబోయాడు.

కాని విసురుగా ముందుకు వచ్చి నిలబడ్డది. "నేను మీ కళ్ళకి అందంగా లేనా?" కంపించిపోతూ అడిగింది.

నిగుడిచి పట్లడుగుతున్న ప్రశ్నకి సమాధానం అసలే చెప్పబుద్ధి కాలేదు. కోపం అసహ్యం ముంచుకొచ్చాయి.

సాధ్యమైనంతవరకు వాటిని అణచివేస్తూ "శోభా ఆయాసపడక వెళ్ళి నిద్రపో - అన్నాడు విసుగ్గా మొహం తిప్పుకున్నాడు.

"మీ సరూ కళ్ళుతెరిచి ఫోటో తీయించుకోలేకపోయింది అనే సత్యాన్నుంచి వంచించుకోకండి–"

"శోభా!" గది అదిరిపోయింది. నిలబడి తీక్షణంగా చూశాడు నిధి. "సరూతో రెండేళ్లు కలిసి బ్రతికాను. ఈ సారి మాటలు తిన్నగా రానీ – చివరిమాట. ఆమెని ప్రేమించినట్టు నేనెవర్నీ ప్రేమించలేదు. నాకు కట్టి మీ వాళ్ళూ నా వాళ్ళూ కూడా అన్యాయం చేసినందుకు విచారపడుతున్నాను. నీ కిష్టమైతే వుండు. కష్టమైతే వేరేదారి వెదుక్కో. అంతే నే చెప్పేది." గబగబ వెళ్ళబోయాడు కాని శోభ ఏడుపు అతన్ని నిలవేసె. అటువైపు చూశాడు.

ఎత్తయిన తలగడమీద వాలి వెక్కివెక్కి ఏడుస్తోంది శోభ.

సరూ ఏడుపుకైతే కరిగిపోయేవాడు నిధి. శోభ ఏడ్పు జుగుప్స, చిరాకుని కలిగిస్తోంది. కొందరాడవాళ్ళకి మాత్రమే ఏడవటానికి హక్కులూ, అర్హతలూ వుండాలి.

చూసి చూసి 'నువ్వు అందగత్తెవే! కాదన్నారెవరు? కాని అహంకారం పనికిరాదు." అనేశాడు నిధి. గబగబవెళ్ళి తన మంచంమీద వాలి దోమతెర దింపుకుని నిద్రకోసం ప్రయత్నించాడతను. కనులు మూతలుపడే సమయానికి తొలి కోడి కూసింది.

*

శోభప్రశ్న ఇంకా చెవుల్లో గింగురుమంటున్నది. "నేను అందంగా లేనా మీ కళ్ళకి?—

పాపం అనిపిస్తున్నది ఒక్కొక్కప్పుడు. ఈ ప్రశ్న సరూవేసి వుంటే తను చెప్పేవాడు? "నా కళ్ళకి అందంగా వున్నావు దేవతవి!" అనేవాడా?

అశాంతిగా వేళ్ళతో తల రుద్దుకున్నాడు.

నాలుగు రోజులైనాక తన ఆవేశానికి సిగ్గుపడ్డాడు నిధి.

శోభ ఎంత నొచ్చుకుందో? — మూడు ముక్కలు వేసి. అనరాని మాటలనేశాడు. అవి తిరిగి తీసుకునే శక్తి ఉందా తనకి?

సరూ ఏలోకంలో వుందో. సుఖపడుతోందో బాధపడుతున్నదో? తనకి తెలియదు. కానీ శోభ సజీవంగా తనముందు. రక్తమాంసాలున్న శరీరంతో, అభిమానమూ పౌరుషమూ ఉన్న మనసుతో ఎదుట నడయాడుతోంది. ఆమెకు తీరని బాధ కలిగించడం ధర్మంకాదు.

ఎలాగ ఆమెను ఆదరించాలి?

మరో నాలుగురోజుల తర్వాత ఒక ఉపాయం నిధి వేసుకున్న నిర్ణయం అది. కాని అలాంటి ఉపాయాలు అసలైన నడిచిపోయాయి. నిత్య కృత్యాల్లో ఏ తేడా లేదు. మనసులు మూగగా మాటలు పొదుపుగా వుంటున్నాయి.

*

అరవై ఒకటవ ఉదయం అరుణ భాస్కరుడు ఉదయాద్రిని రాగరంజితం చేస్తుండగా...

కొంచెం దూరంలో శోభను చూశాడు నిధి.

మనసుకి ఎక్కువ కష్టం కలిగితే మౌనంగా పరితపించడం మగువల సహజ స్వభావం.

అది తెలుసుకోకపోవడం పురుషుల స్వభావం అని సూటిగా అనుకోలేకపోయింది నిధి పురుషత్వం.

శోభ బాధపడుతున్నదని గమనించాడు, బాధ పెట్టకూడదని నిశ్చయించుకున్నాడు.

ఎందుకో తనవైపు తనే నడిచి వస్తోంది. చూశాడు ఆమె మీద ఏ ఆభరణాలు లేవు. మల్లె మొగ్గలా. గాఢమైన రంగుల బట్టల్లో ఆమె తెల్లని వనం ప్రకాశిస్తుంది. జుత్తు నుదురుమీదకు జారి వచ్చి. ముఖంమీద అమాయకత్వాన్ని చిత్రిస్తోంది.

నిధి తననే గమనిస్తున్నాడని తెలిసి సంభ్రమంగా చూసింది శోభ. అప్రయత్నంగా పెదవుల మీద చిరునవ్వు చిందింది.

అలా రెప్ప ఆర్పక చూస్తున్నాడు నిధి.

తలదించింది. ఏమండీ ఒక మాట!"

"ఏమిటి?—" తెప్పరిల్లాడు – బొంగురుగా అడుగుతూ.

"నేను కొద్దిరోజులు వూరికి వెళ్ళాలనుకుంటున్నాను."

'సరే–"

వెళ్ళిపోబోయిన శోభ "కాని..." అని అతను అనేసరికి వెనక్కు తిరిగింది వెంటనే. వాలుజడ భుజంమీదుగా ముందుకు పడింది.

అప్రతిభుడయ్యాడు. "ఏమీలేదు" అన్నాడు చివరికి.

గుర్తించింది శోభ. ఫలహారం తెచ్చి "తీసుకోండి" అంది చిరునవ్వుతో.

చిరు చెమటలు పమిటతో ఒత్తుకుంటూ కూచున్న శోభ వైపు తల్లగా చూశాడు నిధి.

చప్పున ఆమె చేయి అందుకుని చెంపకు ఆనించుకున్నాడు. "నీ అందం గొప్పది శోభా! దానిని నేను ఆరాధించే సమయం ఎప్పుడు వస్తుందో?" మూసుకున్న అతని కనురెప్పల వెనుక, తన ఓదార్పు పొందుతూ కన్నులు తుడుచుకుంటున్న సరూ సజీవంగా సాక్షాత్కరించింది.

శోభ చేతిని వదిలి, ఫలహారం పూర్తిచేశాడు నిధి

నిజంగా ఆశ్చర్యపోయింది. ఆశ్చర్యంలో మునిగిపోయింది ఆ పాతికేళ్ళ అమ్మాయి శోభ.

బాల్కనీలో చెయ్యి కడిగి, వచ్చి మంచినీళ్ళు తాగాడు అతను.

పళ్లెం తీసికెళ్తూ కాస్త తటపటాయించింది శోభ

నిధి ప్రశ్నగా చూశాడామెని.

"నేను ఊరు వెళ్ళటం లేదు." ఎందుకో కొంచెం గట్టిగా నవ్వాడు నిధి. "సరే–నీ ఇష్టం!"

శోభ మళ్ళీ చూసే సరికి నిధి ఏమిటో రాసుకుపోతున్నాడు.

★